నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 5 నవంబర్ 2023 : పేజీలు 10


## ఆర్కేవ్యాలీలో స్వచ్ఛ భారత్

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో దేశప్రధాని పిలుపు మేరకు విధ్యార్థులతో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోని పరిసరాల్లో శుభ్రత పాటించి, చెత్త మరియు ప్లాస్టిక్ తో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్-14,15 ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.తిరుపతి రెడ్డి, డాక్టర్ కె.మధుసూధన, విధ్యార్థి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## వైసీపిలో మహిళలకు సముచిత స్థానం

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మహిళల పట్ల ఎంతో గౌరవభావంతో ఉంటూ వారిని ఎంతో గౌరవిస్తాం అని శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ ఛాంబర్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మహిళల పట్ల తాను వైకాపా పార్టీలో ఉన్న మహిళలను ఎంతో గౌరవిస్తారని తెలిపారు. ఇటీవల ప్రతిపక్ష నాయకుడైన ప్రవీణ్ రెడ్డి రెడ్డి భార్య మౌనిక, నందం సుబ్బయ్య భార్య అపరాజితలు తనపై తన పార్టీ వాళ్లపై విమర్శలు గుప్పిస్తూ మహిళల పట్ల గౌరవంగా మాట్లాడటం లేదని తెలిపారు. విడ్డూరంగా ఉందన్నారు. మహిళల పట్ల గౌరవం ఉంది కాబట్టి కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల స్థానాలను అధికంగా మహిళలకు కేటాయించామన్నారు. ప్రవీణ్ రెడ్డి లాగా తన నివాసం వద్ద డ్వాక్రా సంఘ మహిళలను దూషించి, కర్రలతో దాడి చేయడం టీడీపీ వారి సంస్కృతి అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మి దేవి నాగరాజు, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, చింతకుంట సరితాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్స్ వరికూటి ఓబుల్ రెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, పిట్టా బాలాజీ,రాయపు రెడ్డి, దళిత నాయకులు గోస మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు

### - కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలలో గుర్తించిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళా శిశు సంక్షేమం, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్, బాల్య వివాహాల నివారణ, నాడు నేడు, జగనన్నకు చెబుదాం అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా కేంద్రాల్లో రెఫరల్ కొరకు గుర్తించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి చికిత్స అందించడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందులో దాదాపు 70 శాతం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి రెఫరల్ కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు చేయించుకున్న వారు డిశ్చార్జ్ తర్వాత అవసరమైన మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్ కంటి వెలుగు పథకం కింద అవసరమైన వారికి కాటర్యాక్ట్ సర్జరీలు కూడా జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో వందశాతం విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పటిష్టంగా నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో చికిత్సలు మరియు మరింత మెరుగైన వైద్య సేవలు కొరకు రికమెండ్ చేసిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ లో చికిత్స అందించే వరకు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఒక్కొక్క పేషెంట్ ను రెఫరల్ ఆసుపత్రులకు పంపడానికి రూ 500 ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఓ, ఏఎన్ఎం, డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ రిఫరల్ కేసులను సమన్వయం చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలలో పరీక్షించిన పిదప మెడికల్ అధికారి కేసులను రిఫర్ చేశాక ఏఎన్ఎం, సిహెచ్ఓ, ఆరోగ్య మిత్ర సదర్ కేసు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందేలా పూర్తి సమన్వయం చేయాలన్నారు. నవంబర్ పదిలోపు ఆరోగ్యశ్రీ ఈకేవైసీ ని పూర్తి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలలో మలేరియా మరియు డెంగ్యూ కేసులపై దృష్టి పెట్టాలి. హై రిస్క్ గర్భవతులకు సకాలంలో వైద్య సేవలు అందాలి. రక్తహీనత బాలింతలను, పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందజేయాలి. విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ లో భాగంగా పదవ తరగతి మరియు ఇంటర్ ఫెయిల్ అయిన వారిని తప్పనిసరిగా రీ ఎన్రోల్ చేయించేందుకు కృషి

మిగతా 2లో

## ప్రభుత్వ పథకాల అమలుకు పటిష్టమైన చర్యలు

### - కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప బ్యూరో, మేజర్న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు పతిష్ఠతతో పాటు బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళా శిశు సంక్షేమం, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్, బాల్య వివాహాల నివారణ, నాడు నేడు, జగనన్నకు చెబుదాం అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్లు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పటిష్టంగా నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో చికిత్సలు మరియు మరింత మెరుగైన వైద్య సేవలు కొరకు రికమెండ్ చేసిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ లో చికిత్స అందించే వరకు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. నవంబర్ 10లోపు ఆరోగ్యశ్రీ ఈకేవైసీని పూర్తి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలలో మలేరియా




మరియు డెంగ్యూ కేసులపై దృష్టి పెట్టాలి. హై రిస్క్ గర్భవతులకు సకాలంలో వైద్య సేవలు అందాలి. రక్తహీనత బాలింతలను, పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందజేయాలి. విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ లో భాగంగా పదవ తరగతి మరియు ఇంటర్ ఫెయిల్ అయిన వారిని తప్పనిసరిగా రీఎన్రోల్ చేయించేందుకు కృషి చేయాలన్నారు. నవంబర్ 15 నుంచి చేపట్టే భారత సంకల్ప యాత్ర విజయవంతానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయిలో సీనియర్ అధికారులతో కమిటీ వేయాలని, అలాగే మున్సిపల్

మిగతా 2లో

## ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### -నేర సమీక్షా సమావేశంలో ఎస్.పి సిద్దార్థ్ కౌశల్




**కడప బ్యూరో, మేజర్న్యూస్:** కడప రానున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎలాంటి ఘటనలు జరగడానికి వీల్లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని 'పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రౌడీ షీటర్లకు ట్రబుల్ మాంగర్లకు, చెడు నడత కలవారికి క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నేర సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ న్యాయస్థానాల్లో తగిన సాక్షాధారాలతో రౌడీ షీటర్లకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 'దిశ' ట్రాక్ కేసులు అనగా మహిళలు బాధితులుగా ఉన్న కేసులు, పోక్సో తదితర ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసుల విచారణ త్వరితగతిన పూర్తయి ముద్దాయిలకు శిక్ష పడేలా చూడాలని ఎస్.పి ఆదేశించారు. పోలీస్శాఖ వైపు నుండి పూర్తి సహకారం అందచేస్తామని జిల్లా ఎస్.పి పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, ఏ.పి.పిలకు భరోసా ఇచ్చారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖదీరున్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి ప్రవీణ్ కుమార్, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం
5 నవంబర్ 2023

# ఓటరు జాబితాలో అవకతవకలకు ఆస్కారం ఉండకూడదు

**- టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని, గురుకుల పాఠశాలలో శనివారం మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్ వేరిఫికేషనులో పాల్గొన్నారు.ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 1 మరియు 2 వార్డుల నందు ఓటర్ల జాబితాలను పరిశీలించారు.ఇందులో పరిశీలన అధికారి చంద్రశేఖర్,బిఎల్ఓలతో పాటు ఓటర్ జాబితా పరిశీలనలో పాల్గొన్నారు.అలాగే బూత్ యూనిట్ ఇంచార్జి మరియు తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి,1వ వార్డు ఇంచార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు,115 బూత్ కన్వీనర్ మంగళ ప్రభాకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యర్రబల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిస్పాక్షికంగా రూపొందించాలని కోరామన్నారు.అలాగే ప్రస్తుతం ఉన్న జాబితాలో తప్పులను వారి దృష్టికి తీసుకుపోవడంతో పాటు కొత్త ఓటర్లను చేర్చడంపైన సవరణలపైన చర్చించడం జరిగిందని పేర్కొన్నారు.ఇకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఓటర్ల జాబితాను చూసి ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే సరి చేసుకోవాలని సూచించారు.

# భవిష్యత్తు గ్యారంటీ-ఇది బాబు గ్యారెంటీకార్యక్రమం



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటికి తిరిగి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే మహాశక్తి పథకం కింద తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇంటింటికి సురక్షిత మంచినీరు ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్, నిరుద్యోగులకు యువగ లం నిధి నుంచి నెలకు 3,000 రూపాయలు పేదలను సంపన్నులు చేసే పి.ఫోర్.ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయము , బీ.సీ.లకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, ఇది భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ అనే ధ్రువీకరణ పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలి జగదీశ్వర్ రెడ్డి, బూత్ ఇంచార్జి నరసాపురం సుబ్బన్న, తెలుగు మహిళ దుద్యాల అనిత దీప్తి చెరుకుపల్లి, రొంపిచర్ల నాగమల్లేశ్వరి, రొంపిచర్ల శ్రీలత, మురళి, బాసినేని మనోహర్, శ్యామన బోయిన రమణ, కాకర్ల ప్రభాకర్, శివ రంగారెడ్డి, తాళ్లూరు కనకయ్య, భరత్, తాళ్లూరు నాగరాజ్ యాదవ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తమాధవరంలో "మన బూత్ మన భవిష్యత్" కార్యక్రమం

**-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**

**రాజంపేట ప్రతినిధి/ఒంటిమిట్ట మేజర్ న్యూస్:** శనివారం రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం గ్రామంలో యూనిట్ నెంబర్-14 పరిధిలోని 51,52,53,54,55,56 బూత్ కన్వీనర్లతో మరియు కమిటీ సభ్యులతో, బియల్ఒలతో "ఓటర్ వెరిఫికేషన్" పై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అలాగే ప్రతి బూత్‌లో కెయస్‌యస్ పూర్తిచేయాలి. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రతి కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేసి భవిష్యత్తు గ్యారెంటీ పత్రాన్ని అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మరియు సంబంధిత యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, బియల్ఒలు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**చేయాలన్నారు. పాఠశాలలో నాడు నేడు కింద నిధులు ఉన్నా కూడా కొన్నిచోట్ల సరిగా వినియోగించుకోలేదని నిధులను సక్రమంగా వినియోగించుకొని పాఠశాలలను అభివృద్ధి పరచాలన్నారు. నవంబర్ 15 నుంచి చేపట్టే భారత సంకల్ప యాత్ర విజయవంతానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయిలో సీనియర్ అధికారులతో కమిటీ వేయాలని, అలాగే మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి పట్టణ, మండల స్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రామాపురం, మేజర్ న్యూస్:** మండలం లోని రాచపల్లె గ్రామం కొవ్వూరి వాండ్లపల్లె లోని శనివారం నిర్వహించిన అభయ హస్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలసప్రతిష్టాపన పూజలలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్తులు కోవ్వూరి నాగసుబ్బారెడ్డి,నాగబసిరెడ్డిల ఆధ్వర్యంలో ఎంఎల్ఏకి ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు.జడ్పిటిసి మానస వెంకటరమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, పెద్దిరెడ్డి, చలమారెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకట్రామరాజు, శివారెడ్డి, శివరామిరెడ్డి, శివ కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి,కనపర్తి చెన్నారెడ్డి, తరుణ్, రాజేష్,రాజేంద్ర,నాగార్జున, సుబ్బరాయుడు, వాసు,హరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తికి గాయాలు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** మండలంలోని బిల్లులువారి పల్లి సమీపంలో శనివారం సాయంత్రం ఎగువకుంట కట్టపైన గ్రామానికి చెందిన ఆవుల చంద్ర(48) గొర్రెలు మేపుతుండగా విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ అతనికి కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు సమాచారం మేరకు 108 అక్కడికి చేరుకొని గాయపడిన బాధితున్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పటిష్టమైన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**కమిషనర్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటుచేసి పట్టణ,మండల స్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి కృషిచేయా లని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకంగా బాల్య వివాహాలను అరికట్టే చర్యలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు చేపడుతున్నా మన్నారు. అలాగే జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయా కేంద్రాల్లో రెఫరల్ కొరకు గుర్తించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి చికిత్స అందించడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6 వరకు వెలిగల్లు నీటి విడుదల

**-కరువు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటాం**

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**రామాపురం, మేజర్ న్యూస్:** కరువు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటామని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో అప్పటి ఎంఎల్ఏ గడికోట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదిన్నర కాలంలో వెలిగల్లు ప్రాజెక్ట్ కాలువలతో సహా పూర్తి అయిందన్నారు .వెలిగల్లు ప్రాజెక్ట్ లోకి నీళ్లు రావు, పూర్తిగా నిండదని కొంతమంది మాట్లాడారని, ప్రాజెక్ట్ నిండి ఐదారు సార్లు గేట్లు ఎత్తడం జరిగిందన్నారు .వెలిగల్లు ప్రాజెక్ట్ నుంచి దొర్రి చెరువు 56 కిమీ వరకు,రామరాజు వంక వరకు కాలువల ద్వారా చెరువులకు నీరు చేరుతోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ దూరదృష్టితో ప్రాజెక్ట్ లను నిర్మించడాన్ జరిగిందని, అదే స్ఫూర్తితో సీఎం జగన్ ప్రాజెక్ట్ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.డిసెంబర్ 6 వరకు వెలిగల్లు నీటిని విడుదల చేయిస్తామన్నారు. నీటిని వృధా కానీవ్వకుండా అన్ని చెరువులను నీటితో నింపుతామన్నారు.

**కరవు పరిస్థితులును ధైర్యంగా ఎదుర్కొందాం...**

కరవు పరిస్థితులును ధైర్యంగా ఎదుర్కొందామన్నారు.రైతులకు తోడుగా నిలుద్దామన్నారు.ఈ ఏడాదిలో పదున్ల వాన కూడా పడలేదన్నారు. రామాపురం మండలాన్ని ప్రభుత్వం కరవు మండలంగా ప్రకటించిందన్నారు.1800 ఎకరాలలో ప్రస్తుతం మండలంలో రైతులు పంటలు సాగుచేసారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వ్యవసాయానికి 7 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతోందని ట్రాన్స్ కో అధికారులు తెలిపారు.నియోజక వర్గ వ్యాప్తంగా నాలుగేళ్లలో 5600 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు(ట్రాన్స్‌ఫార్మర్లు) అందచేయడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు .

**తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

త్రాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు కు శ్రీకాంత్ రెడ్డి సూచించారు.వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా సరఫరా, బోర్ల లోతును పెంచడం, మోటార్ల రిపేరులుతో త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తున్నామన్నారు.త్రాగునీటి సమస్యలను కేటగిరీలుగా విభజించుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గ్రామాల వారీగా త్రాగునీటి సమస్యలపై నివేదికలు తయారు చేయాలన్నారు.

**కరోనా సమయాలలో ప్రజలకు తోడుగా నిలిచాం**

కరోనా సమయాలలో నియోజక వర్గ ప్రజలకు తోడుగా నిలిచామన్నారు. కరోనా ఆసుపత్రుల్లోకి వెళ్లి రోగుల దగ్గరికి కూర్చున్నామన్నారు. చిత్తశుద్ధితో పనిచేసామని, ఎక్కడా వెనకడుగు వేయలేదన్నారు. ప్రాణాలును సైతం లెక్కచేయకుండా బాదితుల కష్టాలలో తోడుగా నిలిచామన్నారు. రూ 30 లక్షల సొంత డబ్బులతో నియోజక వర్గ వ్యాప్తంగా ఆనందయ్య మందును వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఆ సమయంలో కొంతమంది ఇళ్లలో దాక్కుని, ఇప్పుడు అవిచేస్తాం ,ఇవి చేస్తామని చెప్పుచున్నారన్నారు.

**గృహ నిర్మాణాలలో వేగం పెంచాలి**

అర్హులందరికీ పక్కా గృహాలు కల్పించడమే సీఎం జగన్ ధ్యేయమన్నారు.మండలంలో 1900 పక్కా గృహాలు మంజూరు అయ్యాయన్నారు.గృహ నిర్మాణాలులో వేగం పెంచాలన్నారు.బిల్లుల పంపిణీ లో లబ్ధిదారులను ఇబ్బందులుకు గురి చేయొద్దని సూచించారు. జగనన్న కాలనీ లలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. నాలుగేళ్ళ జగన్ పాలనను, వైఎస్ఆర్ పాలనతో మినహా ఏ పాలనతో నైనా బేరీజు వేసుకోవచ్చునన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందన్నారు.హౌసింగ్ లో నెంబర్1,పాఠశాలలు, ఆసుపత్రులు,మౌలిక వసతుల కల్పన లో నెంబర్ 1, ఒక రాజకీయ పార్టీగా ప్రజలకు చేరువైన చరిత్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదన్నారు.అన్ని రంగాలలో ముందుండామన్నారు.వాటర్ గ్రిడ్ ద్వారా అన్ని చెరువులకు నీరందిస్తామన్నారు.జనవరి నుంచి రూ 3 వేలు పెన్షన్ అందివ్వడం జరుగుతుందన్నారు.మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడంలో నెంబర్ 1 గా నిలిచామన్నారు. సంక్షేమ క్యాలెండర్ ను రూపొందించి పథకాలును అందిస్తున్న చరిత్ర సీఎం జగన్ దేనన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి బాబు, జెడ్పిటిసి వెంకటరమణ సర్పంచు నాగభూషణ్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణ రెడ్డి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి తాసిల్దార్ అరవింద కిషోర్ ఎంపీడీవో హైదరవల్లి సర్పంచులు ఎంపీటీసీలు మండల శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుకు గురైన యువతి - పరిస్థితి ఆందోళనకరం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**పాము కాటేసి ఓ యువతి పరిస్థితి విషమించిన సంఘటన శుక్రవారం రాత్రి కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. కురబలకోట మండలంలోని తెట్టు పంచాయితీ, పులుసు గుంతలకు చెందిన రైతు రామయ్య కుమార్తె టి రెడ్డమ్మ(19) తల్లిదండ్రులతో కలిసి రోజు మాదిరిగానే శనివారం కూడా వ్యవసాయ బావి వద్దకు వెళ్ళింది. అక్కడ వ్యవసాయ పనులు చేస్తుండగా రెడ్డమ్మను విష సర్పం కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి బాధితురాలిని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించడంతో డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించారు. అయినా ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. అనంతరం కుటుంబీకులు బాధితురాలని తిరుపతికి తీసుకు వెళ్లే ఆర్థిక స్తోమత లేకపోవడంతో జిల్లా ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నారు.



## ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు సరిచూసుకోండి

**-మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** ఓటర్ బూత్‌స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఓటరు లిస్టులో మార్పు చేర్పుల విషయాలను సరిచూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణంలోని ఆయా బూత్ లెవెల్ సెంటర్ ల నందు బూత్ స్థాయి అధికారులు మరియు కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియ తీసివేత మరియు మార్పులు చేర్పులకు సంబంధించినటువంటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందించేందుకు ఆయా సెంటర్ ల నందు బిఎల్‌వో లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విషయాలు ఓటరు అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగపరచుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలని గతంలో నమోదు అయిన వారు స్థానికంగా లేకపోయినా వేరే ప్రదేశానికి మారిపోయిన వారి వివరాలు సేకరించి వారి అనుమతితో సంబంధించిన ఫారం 7 పూర్తి చేసి వారి సంతకాలు లేదా వేలిముద్రం తీసుకొని ఓటర్ లిస్టు నుంచి తొలగించే ప్రయత్నాలు మరియు అర్హత గల వారిని నమోదు చేసుకుని ఓటర్ల గుర్తింపు కార్డును వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ పార్నపల్లి కిషోర్, కొండలరావు, కో ఆప్షన్ చంద్రమౌళి, జేఏసీ ఇంచార్జ్ చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, సచివాలయ సిబ్బంది బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



## సీపిఎస్‌ను రద్దుచేయాలి

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆల్ మేవా కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో 7 రోదు కడప నగరంలో ఒక కార్యక్రమంలో ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా 21.10.2023 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఇటీవల ఉద్యోగులకు, 3.64% శాతం ప్రకటించినది. ఇచ్చిన 7/2022 నుండి అమలు చేస్తూ ఉత్తర్వులను ఇచ్చినది. అదే విధంగా గత సంవత్సరము ఇచ్చిన లతో పోల్చు కుంటే, ఈ శాతం కొంచెం మేలుగా వున్నది. కానీ పెంచిన ఈ అరీయర్స్ బకాయిలు అలాగే ఉండి పోతున్నాయి. దాదాపుగా ఎన్నో నెలలుగా రాష్ట్ర ప్రభుత్వము ఈ బకాయిలు పెండింగ్ పెడుతూ వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము సుమారు 185 నెలలు డి.ఎ. అరియర్స్ పెండింగ్ ఉన్నాయి.ఇక్కడ మన ఆల్ మేవా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, పి.యం. జలీల్ ఖాన్ మరియు ఎస్ నజీర్ భాష మాట్లాడుతూ ఏప్పటి నుండో పెన్డింగ్ లో వున్న ఈఈడి.ఎ అరియర్స్ ను వెంటనే వారి వారి లొనికి జమ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వనికి డిమాండ్ చేసారు. అదేవిధంగా వొపిఎస్ ను కొనసాగిస్తూ సిపిఎస్ ను రద్దు చేస్తూ చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## అవినీతి నిర్మూలనపై విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం స్వర్గీయ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవము ను పురస్కరించుకొని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల ప్రకారం స్థానిక ఆర్టీపిపి నందు ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేదీ నుండి 5వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్టీపిపి చీఫ్ ఇంజనీర్ నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ భారత దేశమును అవినీతి రహిత దేశంలో చూడాలన్నదే ఈ విజిలెన్స్ వారోత్సవ ప్రధాన ఉద్దేశం అని, అవినీతి అనేది దేశ అభివృద్ధికి ప్రధాన అవరోధమని,అవినీతి అనేది ప్రధానంగా లంచం లేదా అక్రమార్జన వంటి కార్యకలాపాలని కలిగి ఉంటుందని, అవినీతి అనేది అనేక మార్గాలలో జరగవచ్చు అన్నారు. ప్రతి ఉద్యోగి తన కర్తవ్యం నిధులను నైతికవిలువలతో నిజాయితీగా నిర్వహించినపుడు మాత్రమే అవినీతిని సంపూర్ణముగా నిర్మూలించగలమన్నారు. అందరం పనిచేసే ప్రదేశాలలో ఎక్కడ కూడా అవినీతికి చోటు ఇవ్వకుండా విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండర్ రాధాకృష్ణ అడ్మిన్ ఎస్ ఈ సోమశేఖర్ రెడ్డి, ఫ్యాక్టరీ మేనేజర్ సిద్దయ్య, ఎస్ ఈ విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లె- కర్ణాటక బార్డర్లో బైకు అదుపు తప్పి పడి గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఇందుకు సంబంధించి మదనపల్లి ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం బెంగళూరు రోడ్డులోని కాలనీ గేటు లో కాపురం ఉంటున్న యువకులు జయచంద్ర(32), గంగాధర్(32) సొంతపనిపై గురువారం రాత్రి కర్ణాటక రాష్ట్రంలోని రాయల్పాడుకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇద్దరు బైకులో స్వగ్రామమైన మదనపల్లెకు వస్తుండగా మార్గమధ్యలోని రాయల్ పాడు అడవిలో వీరు ప్రయాణిస్తున్న బైకు అదుపుతప్పి పడి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాదితులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా జయచంద్ర పరిస్థితి విషమంగా ఉందని నాని డాక్టర్లు చెప్పడంతో వెంటనే అతన్ని తిరుపతి ఇరువ ఆసుపత్రికి తరలించారు. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెంతగా గంగాధర్ మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## వారం రోజుల్లో ఓటర్ల జాబితా సమస్యలకు పరిష్కారం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో శనివారం సంబంధిత పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లచే స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించినట్లు తాసిల్దారు శ్రీనివాసులు తెలిపారు. ఉదయం మండలంలోని రేణుమాకులపల్లి, కోటకొండ, కుక్కరాజుపల్లి లఓ70,71,72,74,69 పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ శ్రీనివాసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లో పరిధిలోని పలువురు కొత్త ఓటర్లు గా నమోదు, ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులు, ఇతర ప్రాంతాల నుండి షిఫ్టింగ్ తదితర అంశాలపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ ఆదివారం సైతం నిర్వహించి ఈ క్యాంపైన్లలో వచ్చిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించి ఖచ్చితమైన ఓటర్ లిస్టు సిద్ధం చేసి ప్రకటిస్తామని తెలిపారు. ఆయన వెంట కంప్యూటర్ ఆపరేటర్లు దినకర్, కిషోర్, వీఆర్వోలు, బిఎల్వోలు, ఓటర్లు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: తంబళ్లపల్లె ఫోటో-1. కోటకొండ పోలింగ్ స్టేషన్లో తనిఖీ చేస్తున్న తాసిల్దార్ శ్రీనివాసులు.



## బిఎల్ఓలపై చర్యకు డిమాండ్

**- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని ఓటర్ల జాబితా అంతా తప్పుల తడకలుగా ఉందన్నారు. మండలంలో ఓటర్ల జాబితాను బిఎల్ఓ లు ఎక్కడ వెరిఫికేషన్ చేయలేదన్నారు.మండలంలోని టేకూరుపేట పంచాయతీ పరిధిలో 67వ బూతులో చనిపోయిన వారు 38 మంది, ఊర్లలో లేనివారు 79 మంది ,అలాగే 68వ బూతులు చనిపోయిన వారు 27 మంది ,ఊళ్ళలో లేనివారు 33 మంది, మరియు 69వ బూతులో చనిపోయిన వారు 36 మంది, ఊరిలో లేనివారు 46 మంది గా గుర్తించడం జరిగిందన్నారు.కానీ వీరందరూ ఓటర్ల జాబితాలో ఉండడం గమనార్హం.కానీ బిఎల్వోలు మండలంలో ఓటర్ల జాబితాను వెరిఫికేషన్ చేయకపోవడం దారుణమన్నారు.పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రకారం ఓటర్ల జాబితాను వారికి అనుకూలంగా తయారు చేసుకున్నారని, ఈ విషయంపై ఎలక్షన్ కమిషన్ చొరవ తీసుకొని నిజమైన అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతా వెంకటసుబ్బయ్య, బ్రహ్మయ్య, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ, గాలి మురళి, భాష జయరాం, కరిముల్లా ,మొగల్ చిన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వరూప మహాసభ విజయవంతానికి కృషి చేయండి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి లో విశ్వరూప మహాసభ విజయవంతానికి మండల ఎంఆర్పిఎస్ కార్యవర్గము శక్తివంచన లేకుండా కృషి చేస్తూ గ్రామ గ్రామానికి తిరిగి కార్యకర్తలను చైతన్యవంతులు చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని హైదరాబాదులో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి తన వంతుగా ప్రతి మాదిగ కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది విశ్వరూప మహాసభకు కార్యకర్తలందరూ బయలుదేరి నవంబర్ 11వ తేదీన జరిగే సభను కానీ విని ఎరుగని రీతిలో విజయవంతం చేసి జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ విధానాన్ని సాధించాలని ప్రతి మాదిగ సోదరుడు కంకణం కట్టుకుని ప్రయత్నం చేయాలని హైదరాబాదు జనాభాతో పూర్తిగా నిండి పోవాలని తమ ప్రాబల్యం ప్రభుత్వాలకు తెలియాలని కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపునకు తన ఇంటి సోదరుడిగా ప్రతి మాదిగ స్పందించాలని పారు కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మంద నాగేశ్వర మండల ఉపాధ్యక్షుడు నరసింహులు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మందా సుధాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రవి దూరి చిన్న వెలిపి చర్ల పెంచలయ్య కడిమి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## అన్నమయ్య జిల్లాలో దూకుడు పెంచిన కాంగ్రెస్

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఏపీసిసి కార్యదర్శి మయ్యప్పన్, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుల సూచనల మేరకు డిసిసి అధ్యక్షుడు షేక్‌అల్లాబకష్ అన్నమయ్య జిల్లాపరిధి లోని అన్ని నియోజకవర్గాల కన్వీనర్ల తో కలిసి శనివారం తమ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ అసెంబ్లీవారిగా ఉపాధ్యక్షులు ,కార్యదర్శి, సంయుక్త కార్యదర్శిలను నియమించుటకై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల అధ్యక్షులను, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమించుటకై, ఘర్ వాపసీ కార్యక్రమం నిర్వహించే పలు అంశాలపై నియోజకవర్గం లోని ప్రజా సమస్యలు పై, ప్రభుత్వం పై పోరాటం,పార్టీ బలోపేతానికై నియోజకవర్గంలోని అందరూ నాయకులును, కార్యకర్తలును సమన్వయ పరుచుకోని ముందుకు సాగాలని ఆయన కోరారు.జిల్లాలో దూకుడు పెంచే విధంగా కాంగ్రెస్ పార్టీ పలు అంశాలగురించిచర్చించితీర్మానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలోషేక్ అల్లాబకష్ ,పూల భాస్కర్, రెడ్డి భాష, సోమశేఖర్ రెడ్డి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి నుండి ప్రసంశా పత్రం అందుకున్న విఆర్డీఎస్

**వీరబల్లి మేజర్ న్యూస్:** మూమెంట్ ఇండియా వారి ఆధ్వర్యంలో గ్రామ జ్యోతి సొసైటీ వారి ఆదేశాల మేరకు మదనపల్లి వెలుగు సొసైటీ లో వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా జడ్జి అబ్రహం పాల్గొని ఎన్జిఓ ప్రతినిధులను సన్మానించారు.మానవ అక్రమ రవాణా అరికట్టడంపై విఆర్డీఎస్ ఆధ్వర్యంలో చాలా అవగాహన కార్యక్రమాలు చేపట్టినందుకు ,మా సేవలను గుర్తించి మూమెంట్ ఇండియా ప్రతినిధులు నిస్సి అనుగ్రహ, ఫెలిషియా ,జడ్జి అబ్రహం ,గ్రామ జ్యోతి సొసైటీ సుభద్ర చేతుల మీదుగా శాలువా ,మెమెంటోతో సన్మానించడం చాలా గర్వంగా ఉందని విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు సొసైటీ కన్వీనర్ భాగ్య లక్ష్మీ, గుడ్ నైబర్స్ నగేష్, మీ కోసం విష్ణు,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఎమ్మార్వో శ్రీనివాసులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత పోలింగ్ కేంద్రాలను బిఎల్లచే స్పెషల్ క్యాంపెయిన్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిధిలోని పలువురు కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ లిస్టులలో చేర్పులు, మార్పులకు తదితర అంశాలపై ఫిర్యాదులు అందుకున్నారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ ఆదివారం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. వారి వెంట బిఎల్డీలు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసెస్మెంట్ ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో విద్యార్థులు ప్రతిభ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో స్థానిక బొల్లవరం శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారు.బొల్లవరం బ్రాంచ్ నుంచి అత్యధికంగా 248 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో మ్యాట్ కి 92 మంది, ప్యాట్ కి 62 మంది,చాట్‌కి 94 మంది విద్యార్థులు లెవెల్-2కి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ వి.వినోద్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య స్కూల్ ఏ.జీ.ఎం నాగిరెడ్డి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సబ్జెక్టు స్కిల్స్ ఇలాంటి ఒలింపియాడ్ పరీక్షలువల్ల బయటకు వస్తాయని శ్రీచైతన్య పాఠశాలలో పాఠ్యాంశా విద్యతోపాటు ,పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని అంశాలను అదనంగా శిక్షణ ఇవ్వడం వలన ఈ ఒక్క బ్రాంచ్ నుంచే 248 మంది ఎంపికయ్యారని ఆయన తెలియజేశారుఈ పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళి మరియు ఇన్చార్జులు సుధాకర్ ,నాగేంద్ర, వినయ్ మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధే, సంక్షేమం లక్ష్యంగా వైఎస్ఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం గోపవరం పంచాయతీ, భగత్ సింగ్ కాలనీ 6వ వీధి బీట్ రోడ్డు రూ.11 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఒక మహిళ రోడ్డు వేయాలని కోరడంతో 60 మీటర్ల సిమెంట్ రోడ్డు, గ్రావెల్ రోడ్డు కలిపి రూ .11 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రూ.4 కోట్ల వ్యయంతో హౌసింగ్‌బోర్డ్ నందు పార్క్‌నిర్మాణం త్వరలో నిర్మించడం జరుగుతుం దన్నారు. వైసిపి పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి నాయకులు బాబు తోనే భవిస్యత్ అని ఇంటింటికీ తిరిగి బాబుకు ఓటు వేయండని, భవిష్యత్తు గారంటీ అని అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. 2014 లో బాబు ఇచ్చిన మానిఫెస్టో కే గారంటీ లేదని, బాబు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదన్నారు.ప్రజలు ప్రశ్నిస్తే టిడిపి నాయకులు తలలు ఎక్కడ పెట్టుకుంటారని,స్థానిక నాయకుల భవిష్యత్‌కు గారంటీ గల్లంతు అవుతుందన్నారు.2014లో హామీలు ఏమెర నెరవేర్చారో,టిడిపి శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. వైసిపి 2019 మానిఫెస్టోలో 99శాతం సమస్యలు వైసీపీ ప్రభుత్వం తీర్చిందన్నారు.ఏ రాజకీయ పార్టీ రాష్ట్రంలో అవసరం లేనంత స్థాయికి జగన్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె మోషే, కొండయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోకుల మేరీ, జే సి ఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, గంజికుంట శివారెడ్డి, మెంబర్లు, ఎంపీటీసీలు, ప్రొద్దుటూరు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పురందేశ్వరిపై వ్యాఖ్యలు చేసే హక్కు విజయసాయి రెడ్డికి లేదు

### -మాజీ మంత్రి సి. ఆదినారాయణ రెడ్డి



**కడప మేజర్ న్యూస్:** పురందేశ్వరిపై విజయసాయిరెడ్డి వ్యక్తిగత దూషణలు పాల్పడ్డడం సరికాదని మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి అన్నారు, శనివారం ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తప్పులు చేస్తున్నది వాస్తవమా కాద అన్నారు. రాష్ట్రంలో మద్యం ఇసుక మాఫియాకి వైసిపి నాయకులు తెరలేపారన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కి వైసిపి మద్దతు ఇవ్వలేదా అన్నారు. వైసిపి బిజెపి వైపు ఉందా లేదా తేల్చాలి, వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి ముద్దాయిలా కాదా అన్నారు. డిస్టిల్ కంపెనీలు అన్నీ వైసిపి కంట్రోల్లో నడుస్తున్నాయన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ పేరుతో వచ్చిన నిధులు నాడు నేడు తో దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వట్లేదు. అలాగే కాంట్రాక్టు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఎర్రచందనం ఇష్టానుసారంగా దోచుకున్నారన్నారు. విజయసాయిరెడ్డి ఋషికొండ పై అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. సీఎం ధనదాహానికి రైతులు బలి అవుతున్నారని వర్షం లేక పంటలు ఎండి ప్రాజెక్టులలో నీరు ఉన్న వాటిని కాలువలకు వదలకుండా రైతులను ఆదుకోలేదన్నారు. కడప కలెక్టర్ సైతం కేసి కెనాల్ లో నీళ్లు లేవు వరి పంట వేయొద్దని ప్రకటన చేసినా కడప కరువు గురించి సీఎంకు గుర్తు రాలేదాని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌తో సమానంగా ఆంధ్రప్రదేశ్ కి నిధులు సమకూర్చారు. ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం సొంత పేరు పెట్టి నిధులను వాడుతున్నారన్నారు. ప్రజల మౌళిక వసతులకు కేంద్రం నుంచి వచ్చిన నిధులు ఏమయ్యాయి అని మండిపడ్డారు. స్టిక్కర్ కింగ్ లిక్కర్ కింగ్ సీఎం జగన్ అని కోడికత్తి కేసు పెద్ద డ్రామా గా చేసి ఆఫీస్ ఏమైందన్నారు. చంద్రబాబు బెయిల్‌పై మాట్లాడితే టిడిపి వాళ్ళు అని ఆపాదించడం సరికాదన్నారు. జగన్ ప్రభుత్వం కంటే బ్రిటీష్ ప్రభుత్వం చాలా బెటరని దుయ్యబడ్డారు. జగన్ దగ్గర నుంచి కార్యకర్తల వరకూ పెద్ద మార్కెట్ చిన్న మార్కెట్ చిల్లర మార్కెట్ జరుగుతోందని, కనికరం లేని కనకరాజు సీఎం జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, చలపతి, లక్ష్మీనారాయణ, విజయ్, కడప జిల్లా మహిళా నాయకురాలు శోభ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగేవరకు పట్టించుకోరా..!

### అనుంపల్లిఫారెస్ట్ చెక్పోస్ట్ దగ్గరలో స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మరిచిన వైనం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు ఇటీవల జరిగిన ప్రమాదాలలో వ్యక్తులు కూడా మరణించడం జరిగింది ఇటీవల బాకరపురం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్పీడ్ బ్రేకర్లు లేక వాహనాన్ని స్లో చేసే విధానం ఉండి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదేమో నష్టం జరిగిపోయిన తర్వాత చర్యలు తీసుకోవడం సంబంధిత డిపార్ట్మెంట్ల వారికి అలవాటు అయిపోయింది ప్రస్తుతం ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేసి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం సంతోషం అయినప్పటికీ కానీ అనుంపల్లి దగ్గర ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీప ప్రాంతంలోస్పీడ్ బ్రేకర్లు వేశారు మార్కింగ్ మరిచారు అని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఇంతవరకు వాటి పైన ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది ఇలా ప్రమాదాల జరిగితే కానీ నిర్ణయాలు తీసుకోరా అని విమర్శలు సంబంధిత డిపార్ట్మెంట్ పైన విమర్శలు వస్తున్నాయి చిట్వేలి లో పాత చర్చికి దగ్గర భారీ వృక్షము ఎండిపోయి ఉంటే తొలగించే వారు లేక సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారుచిట్వేలి రాపూర్ రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ కు దగ్గరలో అనుంపల్లి గ్రామ సమీపంలో రోడ్ల భవనాల శాఖ వారు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు అంతవరకు బాగానే ఉన్నా వారు చేసిన చిన్న పొరపాటు చాలామందికి అక్కడ ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి వర్షాకాలంలో సరిహద్దు ప్రాంతం నుంచి వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారులకు అవి సమస్యగా తయారయ్యాయి స్పీడ్ బ్రేకర్ లు ఉన్న విషయం తెలియక వారు వేగంగా ప్రయాణించడంతో



చాలామంది అక్కడ అదుపుతప్పి అనేక ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలియజేస్తున్నారు చిన్న చిన్న పొరపాటులే రేపు పెద్ద ప్రమాదాలు జరగవు అనడానికి ఎవరు గ్యారెంటీ ఇవ్వగలరు ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ వారు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన సమీప ప్రాంతంలో మార్కింగ్ ఇవ్వాలని ద్విచక్ర వాహనదారులు గ్రామ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## వక్ఫ్ బోర్డు స్థలాలను పరిశీలించిన ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** వక్ఫ్ బోర్డు ఆస్తులను ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో జిల్లా వక్ఫ్ బోర్డు అధికారికి ఫిర్యాదు చేయగా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టరు వశీం అక్రం స్పందించి ప్రాంతాలలో వక్ఫ్ బోర్డు స్థలాలను పరిశీలించారు. యంజి ఆటో నగర్ లో గల సర్వే నంబరు 565 లొ 73 సెంట్ల వక్ఫ్ బోర్డు భూమి కలదు ఈ భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించడం జరిగింది ఈ భూమి సర్వే చేయించి హద్దులు,సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులను కాపాడాలని జిల్లా వక్ఫ్ బోర్డు అధికారికి ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి శనివారం పరిశీలనకు రావడం జరిగింది అని ఆయన జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టరు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయితీ కార్యదర్శి గురుమోహన్‌ని కలిసి పంచాయితీ పరిధిలోని వక్ఫ్ భూములకు సంబంధించి చర్చించి అనంతరం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మోడంపల్లి గ్రామపొలం, మరియు కొత్తపల్లి గ్రామ పొలంలో చాలా చొట్ల వక్ఫ్ భూములు కలవు వీటిలో ఎంజి ఆటోనగర్ లో 565 సర్వే నంబరులో 73 సెంట్ల స్థలం వక్ఫ్ బోర్డు భూమి అని ఈ భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించారని ఆయన అన్నారు ఈ భూమిని త్వరలో సర్వే చేసి హద్దులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు అలాగే ప్రొద్దుటూరు ప్రాంతంలో చాలా వక్ఫ్ భూములు ఖబ్జా అయ్యాయని ఆయన అన్నారు. సర్వే నంబరు 278/1 లో 1.02,ఎకరాల వక్ఫ్ భూమిలొ కొందరు ఆక్రమించి ఇంటి నిర్మాములు చేసిన వారికి పంచాయితీ కార్యాలయం నుండి రెండు నోటీసు ఇవ్వడం జరిగింది త్వరలో మూడోవ నోటీసు ఇచ్చి తగు చర్యలు చేపడతామని ఆయన అన్నారు అలాగే మిగతా వక్ఫ్ భూములను పరిశీలన చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టం ప్రకారం పరిరక్షణ కొరకు వక్ఫ్ స్థలాలు ఆక్రమణదారుల నుండి పరిరక్షణ చేసి,ప్రహరీ గోడను నిర్మించి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలొ ఇన్సాఫ్ సమితి సభ్యులు బాబా ఫకృద్దీన్ ,మాబ్బాష,రాజు, హుసేన్. బాష తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం,జ్ఞానంతో పాటు

# లోకజ్ఞానం,భక్తి భావాలు పెంపొందే దిశగా విద్యాబోధన జరగాలి




జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**కడప మేజర్‌న్యూస్:** నాడు ఫౌండేషన్ లిటరసీ న్యూమారసిలో బాగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ సూపర్వైజర్లు కు మరియు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం కడప లోని గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీనందు ముగింపు కార్యక్రమం కి సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయిరిసోర్స్‌పర్సన్స్ ఉద్దేశించి మాట్లా డడం జరిగింది.అంబవరం ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ విద్యా ర్థులు ఉపాధ్యా యుల ఆరోగ్యంగా మానసికంగా బాగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థి లో అభ్యసన స్థాయి బాగా జరుగు తుంది.కాబట్టి ఆరోగ్యంగా మరియు మానసికంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగింది . మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం ,రాయడం, మరియు చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని మీరు మండల స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌కి మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం అమలు అయ్యే విధంగా చేయాలి అని తెలియజేశారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అ oదరూ కూడా చిన్నపిల్లలు కాబట్టి వారికి ఆట పాటలు , కృత్యాలు, కథల ద్వారా బోధన చేసి నట్లయితే వాళ్ళు చక్కగా అవగాహనచేసు కునినేర్చుకోవడానికి వీలవుతుం దని చెప్పడం జరిగింది. కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన జరుగుతుందో విద్యార్థులు పాఠశాల రావడానికి ఆసక్తి పెరుగుతుంది తద్వారా డ్రాప్ ఔట్ స్థాయిని తగ్గించవచ్చు అని వివరిం చడం జరిగింది. ఈ శిక్షణా కార్య క్రమానికి రాష్ట్ర పరి శీలకులుగా ఇస్మాయిల్,పర్యవేక్షకురాలిగా అకాడె ష్మిక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి , రామాంజ నేయ రెడ్డి , విజయ లక్ష్మి కీ రిసోర్స్ పర్సన్ లుగా శ్రీహరి,మదాలస,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో కార్తీక్ సాయి, చరణ్, భరద్వాజ్, అరుణ్, భరత్, మనోజ్, అండర్ 17 విభా గంలో యస్వంత్, గౌతమ్, హర్షవర్ధన్, నర్సింహమోహన్ రెడ్డి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. అలాగే పాఠశాల డ్కెరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి లు విధ్యార్థులను అభినందించి, క్రీడల్లో రానించాలని ప్రోత్సాహించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, అందుకు అనుగుణంగా వివిధ క్రీడల్లో రానించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

## పోర్డ్ డైరెక్టర్ లలితమ్మకు ఉత్తమ ఎన్జీఓ అవార్డు

– శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విజయవాడ తాడేపల్లి క్లబ్ నందు ఫిక్కి ఆధ్వర్యం లో జరిగిన 3వ వార్షిక సమావేశంలో మదనపల్లె కు చెందిన పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ ఉత్తమ ఎన్జీఓ అవార్డు అందుకొన్నారు.రెండు రోజులు పాటు ఈ నెల 4 మరియు 5 తేదీల్లో జరగనున్న కార్యక్రమానికి ఆమె హాజ రయ్యారు.ఈ కార్యక్రమంలో ఇస్మా (ఇండిపెండెంట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) నుండి ఉత్తమ ఎన్జీఓగా గుర్తింపు నిస్తూ ఇస్మా రాష్ట్ర అధ్య క్షులు శ్రీకాంత్,శాసన సభ్యులు ఎం.వి.రామ చంద్రా రెడ్డి,రీజినల్ డైరెక్టర్ శాకర్ చంద్ర కో–చైర్ పర్సన్ ప్రవీణ్ రాజులు లలితమ్మను శాలువతో సన్మానించి అవార్డు,సిల్వర్ పతకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డు,మెడల్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు.అలాగే తనను అవార్డుతో గౌరవించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఓటర్ల జాబితాను పరిశీలించిన రాజంపేట ఆర్డిఓ రామకృష్ణారెడ్డి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం సానిపాయి గ్రామంలో ఓటర్ లిస్టు అవతవకలపై సానిపాయ గ్రామ టిడిపి బిఎల్ఎ నేతి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రాజంపేట ఆర్డీవో రామకృష్ణారెడ్డి మరియు ఎమ్మార్వో మహేశ్వర్ రెడ్డి బిఎల్వోలుతో కలిసి పోలింగ్ స్టేషన్ దగ్గర జరుగుతున్న ఓటర్ లిస్టు పరిశీలనలో భాగంగా వచ్చి. అక్కడ చోటు చేసుకున్న తప్పు ఒప్పులపై డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లను గుర్తించి సత్వరమే తొలగించాలని ఆదేశించారు ఓటర్ లిస్ట్ పరిశీలన పై సలహాలు సూచనలు ఇచ్చి సత్వరమే తప్పులను సరిదిద్దాలని బిఎల్వోలకు సూచించారు అలాగే ఓటర్ లిస్ట్ జంబ్లింగ్ పై కూడా పలు సూచనలు ,సలహాలు ఇచ్చి సరి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ, టిడిపి బిఎల్ఎ నేతి రమేష్ బాబు ,జనసేన బి ఎల్ ఏ గుగ్గిళ్ళ నాగార్జున ,గుగ్గిళ్ళ వెంకటేష్, నేతి వెంకటేష్, పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

– జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,కౌన్సిలర్ షేక్ షబానా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలను జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందిం చడం జరుగుతోందని 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానా పేర్కొన్నారు.శనివారం 14వ వార్డు పరిధిలో స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,వార్డు కౌన్సిలర్ షేక్ షబానా,వైస్ చైర్మన్ జింకా చలపతి,కౌన్సిలర్ పాల్ చంద్ర శేఖర్,నాయకులు శ్రీనివాసరావు, రాజేష్, మునిసిపల్ కమీషనర్ ప్రమీల,డిఈ శిరీషాలు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా కౌన్సిలర్ షేక్ షబానా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ కరీ ముల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుభిక్షం,సంక్షేమం,అభివృద్ధి ప్రాధా న్యతలుగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగు తోందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రతి ఒక్కరికి మంచి చేయాలన్న ఆలోచన ప్రభుత్వ ధ్యేయమ న్నారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహకారంతో ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని స్పష్టం చేశారు.జింకా చలపతి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల ముంగిటకు ప్రభుత్వం తీసుకువచ్చి ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ పెద్దపీట వేయడం జరిగిందన్నారు.వంద శాతం హామీలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి రానున్న ఎన్నికల్లో మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు.అనంతరం కమీషనర్ ప్రమీల మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో విజయ వంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.అనంతరం రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ హరి ప్రసాద్ రెడ్డి,వీరభద్ర,ఏఎన్ఎం నాగరత్న,వైద్య సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన తహసిల్దార్ పి.రమాకుమారి




**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండలంలో పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్ ను తనిఖీ చేసిన తాహసిల్దార్ పి.రమాకుమారి.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎలక్షన్ స్పెషల్ క్యాంప్ డే లో భాగంగా శనివారం దువ్వూరు,ఎంకుపల్లె, ఏకోపల్లె గ్రామాలలో పోలింగ్ కేంద్రాల లో బియల్ ఓలు కొత్త ఓటర్లను చేర్చుకోవడం కోసం నిర్వహించడం జరిగినది. ఈ కాంపెండెంట్ లో భాగంగా తాహసిల్దార్ పి. రమాకుమారి ప్రతి పోలింగ్ బూత్ నందు, బిఎల్వోలు ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి కొత్త ఓటు నమోదు కొరకు, మార్పులు చేర్పులు కొరకు, మరియు డబల్ లేదా మరణించిన ఓట్లను తొలగించడం జరుగుతుందని తెలియజేయడమైనది. అందులో భాగంగా తాహసిల్దార్ ప్రతి బూతును పరిశీలించడం జరిగినది.ఇంకా మండలం లోని పరిశీలనలో సూపర్వైజర్స్ డిప్యూటీ తాహసిల్దార్ అలీ ఖాన్ , ప్రమీల, షేక్ చాందిని, పంచాయతీ కార్యదర్శిప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు పెంచుతున్న ప్రభుత్వాన్ని గద్దె దించాలి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని షాదీ ఖాన వీధులలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పన్నులు పెంచుకుంటూ పోతున్న ఈ ప్రభుత్వాన్ని, గద్దే దించాలని గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందనీ, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం అవుతున్న అభివృద్ధి అన్నది జరగలేదన్నారు. స్థానికులు వాటిలోని సమస్యల గురించి తెలపగా తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన ఆరుమాసాలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో పురోగతి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అలాగే అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కుటుంబం వచ్చిన తనని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జయరామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి 12వ వార్డు నాయకులు అభిమానులు అయినా సూరి,సంజీవరెడ్డి, రామసుబ్బయ్య సాంబ, గంగరాజు, గుర్రప్ప, వెంకటేష్, రమేష్ రవికుమార్ కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో "కలర్స్ డే" కార్యక్రమం

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో పిల్లలు వివిధ రకాల రంగుల దుస్తులలో కలర్స్ డే కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. అదేవిదంగా ప్రీ ప్రైమరీచదువుతున్న చిన్న పిల్లలు చేత తయారు చేయించిన వివిధ వస్తువుల ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల కమిటీ సభ్యులైనటువంటి డి. రంచంద్రా రెడ్డి, వెంకట రామిరెడ్డి,సుధీర్, శంభు గారు పాలొగొన్నారు. నర్సీరీ క్లాస్ కీ డిజిటల్ టివి ని ఏర్పాటు చేయాలనీ పాఠశాల కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిరం అధ్యా పకురాలు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడి ఋణాలు మంజూరు చేయాలి

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీ సి.కృష్ణా నాయక్‌కి వినతి పత్రం



చీఫ్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న మేకల ఆంజనేయులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల వారికి జగన్మోహన్ రెడ్డి వైకాపా ప్రభుత్వం పంగ నామాలు పెట్టిందని కనీసం కేంద్ర ప్రభుత్వం అందించే ఋణాలు అయిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(యన్.యల్. యం) ప్రధాన మంత్రి విశ్వకర్మ సమ్మాన్ యోజన పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జమ్మలమడుగు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సి. కృష్ణా నాయక్ కి బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్టీ ఎరుకల కులాల వారు వెదురు బద్దలతో గంపలు, చాటలు,విసనకర్రలు మొదలైన వాటిని తయారుచేసి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, అదే విధంగా యస్సీ మాదిగ కులాల వారు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్ల పక్కన కూర్చుని చెప్పులు కట్టుకుంటూ చాలి చాలని ఆదాయాలతో కుటుంబాలను నెగ్గు కొస్తున్నరని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో యస్సీ,ఎస్టీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారని యస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అమ్మఒడి, చేయూత, ఆసరా తదితర పథకాలకు మళ్లించి యస్సీ,ఎస్టీ కులాల వారిని ఆర్థికంగా దెబ్బ తీశారని తక్షణమే సబ్సిడీ ఋణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురా లు నాగస్వరం గోవిందు నాసారి అరుణ, కాకి నాగేశ్వరమ్మ, కేసి పుష్పరాజ్, పట్నం పెద్దయ్య,జేస్తాది కిరణ్, కాకి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని సుందరయ్య కాలనీ (సున్నం బట్టి వీధిలో) కొమ్ము రఘురాముడు, దుగ్గని కర్ణ ఇద్దరు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సురక్ష ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి,మూలే హర్ష వర్ధన్ రెడ్డ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అన్నిటికి ప్రభుత్వంపై ఆధారపడకుండా, దేశం ముందడుగులో ఉండాలంటే యువత ముందుకు రావాలన్నారు. నిర్వాహకులు కొమ్ము రఘురాం దుగ్గని కర్ణ లకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలను పరామర్శించిన బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** శనివారం నాడు కడపజిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట టౌన్ టిడిపి నేత "పసుపులేటి వెంకటరమణ" కంటి ఆపరేషన్ చేయించుకుని మరియు "పసుపులేటి మల్లిఖార్జున" బైక్ యాక్సిడెంట్లో గాయపడి ఇంటి వద్ద బెడ్ రెస్టో ఉండగా వారి ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించి తొందరగా కోలుకుని పలు జాగ్రత్తలు తెలియజేసి మునుపటిలాగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్ని విధాల నేను మీకు అండగా ఉంటాను భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమాల్లో తెలుగుమహిళా రాష్ట్ర కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పసుపులేటి బాలకృష్ణ, ఐటిడిపి అసెంబ్లీ అధ్యక్షుడు మోదుగుల హరిప్రసాద్, చాన్ బాషా, నాగార్జున, తోట ప్రసాద్, మళ్లెం నరేష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల వ్యాఖ్యలు విడ్డూరం : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైఎస్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టిందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం విడ్డూరమని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 5 సార్లు అసెంబ్లీ, 4 సార్లు లోక్‌సభ టికెట్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అంజయ్య, భవనం వెంకట్రామ్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి తమ మంత్రి వర్గంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి చోటు కల్పించాన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ 2 సార్లు పిసిసి అధ్యక్ష పదవి, ఒకసారి సిఎల్పీ పదవి, 2 సార్లు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి లేని విధంగా దివంగత వైఎస్ఆర్‌కి ఇడుపులపాయలో స్మారక ఘాట్ నిర్మించిందన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలకు తొలి గడపగా పేరుగాంచిన కడప జిల్లా పేరును మార్చి వైఎస్ఆర్ జిల్లా పేరు పెట్టిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. వైఎస్ వివేకానందరెడ్డికి 3 సార్లు ఎమ్మెల్యే, 2 సార్లు ఎంపి టికెట్లు, ఎమ్మెల్సీ, మంత్రి పదవి కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, జగన్ మేనమామ పి.రవీంద్రానాథ్ రెడ్డికి కడప మేయర్ పదవి కట్టబెట్టిందని తులసిరెడ్డి అన్నారు. ఇవన్ని వైఎస్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే చర్యలా? అని తులసిరెడ్డి ప్రశ్నించారు. దేశంలో ఏ పార్టీ ఏ కుటుంబానికి చేయనన్ని మేళ్లు కాంగ్రెస్ పార్టీ వైఎస్ కుటుంబానికి చేసిందన్నారు. కాంగ్రెస్ పుణ్యమా అని వైఎస్ కుటుంబానికి ఇడుపులపాయ, పులివెందుల, కడప, హైదరాబాద్, బెంగళూరు, దేశ విదేశాల్లో రాజ ప్రసాదం లాంటి భవనాలు, ఆస్తులు ఉన్నాయన్నారు. వైఎస్ కుటుం బీకులు తమ చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన కాంగ్రెస్ రుణం తీరదని తులసిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

## అఖిలపక్ష కమిటీపై అబాండాలు తగదు



**కడప మేజర్ న్యూస్:** యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానానికి సంభందించి వివిధ రాజకీయ పార్టీలు-ప్రజా సంఘాలతో కూడిన అఖిలపక్ష కమిటీ నాయకుల సమావేశం రహమతీయ ఫంక్షన్ హాలులో జరిగింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ యాకూబ్ సాహెబ్ మసీదుకు చెందిన స్మశానానికి చెందిన విషయంలో అఖిలపక్ష కమిటీ నాయకులు ఎక్కడ దాక్కున్నారని వైసీపీ నాయకులు ఎగతాళి ,ఎద్దేవా చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. అఖిలపక్ష కమిటీ నాయకులు కలెక్టర్‌ని కలసి రోడ్ల విస్తరణకు. అభివృద్ధి కార్యక్రమాలకు అఖిలపక్ష కమిటీగా మేము వ్యతిరేకం కాదని అందుకు సహకరిస్తామని కలెక్టర్ కి తెలిపారు. స్మశానానికి సంబంధించి అర్జీ ఇచ్చినప్పుడు కలెక్టర్ సానుకూలంగా స్పందించి కమిషనర్‌తో అఖిలపక్ష కమిటీ నాయకులతోచర్చించి ఆమోదకరమైన పద్ధతిలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందున అంతవరకు ఆందోళన కార్యక్ర మాలు చేయవద్దని కలెక్టర్ సూచించినందున అఖిలకపక్ష కమిటీ వారు మౌనంగా ఉన్నాం. మా యొక్క మౌనాన్ని చేతకానితనంగా భావించి సోషల్ మీడియాలోనూ మీడియాలోనూ ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వారిని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. అఖిలపక్ష కమిటీని విమర్శించే వారు యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానానికి చెందిన సమాధులు కు ఎటువంటి నష్టం జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారుచెబితేమేముకూడావారిని స్వాగతిస్తాం, అభినందిస్తాం అన్నారు. సమాధులు దెబ్బ తినకుండా స్మశాన స్థలాన్ని కాపాడేందుకు అఖిల పక్షకమిటీకృతనిశ్చయంతోఉంది.అందుకు ఎంతటిపోరాటానికైనాసిద్ధమనిచెప్పారు. ప్రజలం దరూ వాస్తవాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీర్ బాబు, నజీర్ ,ఎస్ ఏ సత్తార్ ,ని సార్ ,సలావుద్దీన్ ,అలీ ఖాన్, దస్తగిరి ,అక్రమ్ ,జాకీర్ మౌలానా ,అల్లాహ్ బకష్, పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల ఏ.పి.ఎస్.ఆర్.టీ.సి.నూతనడిపోలోశనివారం ఇంచార్జ్ డిపో మేనేజర్ శ్రీగోవర్ధన రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రతిభ కనపరచిఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డీ.ఎం మాట్లాడుతూ ప్రయాణీకులు దేవుళ్లు అని బస్సు ఎక్కినప్పుడు వారిని మర్యాద పూర్వకంగా చిరునవ్వు తో పలుకరిస్తూగౌరవించాలన్నారు.విధి నిర్వహనలో అత్యధిక ఈ. పి.కే. కే.ఎం. పీ.యల్ తెచ్చిన ఉద్యోగులకు క్యాష్ అవార్డ్ తోపాటు ప్రశంసా పత్రాల ను ఇచ్చిసత్కరిస్తామన్నారు.ప్రతిభ కన పరచిన ఉద్యోగులకు ప్రతి నెలా అభినందన సభనిర్వహిస్తామన్నారు. కావున ప్రతి ఉద్యోగికష్టపడి అత్యధిక ఆదాయం తేవడానికి కృషి చేయాలన్నారు. అక్టోబర్ మాసానికిసంబంధించి ఆదర్శ ఉద్యోగులుగా నిలచిన నాగార్జున గంగయ్య. గోపినాథ్.దస్తగిరి.శశి.ఎల్.ఆర్.ఎన్.రెడ్డి.ఏఆర్‌యస్.రెడ్డి.ఏం.యస్. రెడ్డి. సుబ్బయ్య.లకు క్యాష్ అవార్డ్ తోపాటు ప్రశంసా పత్రాల ను ఇచ్చి సత్కరించారు.సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుళ్ళాయప్ప. మెకానికల్ ఫోర్ మేన్ శ్రీకాంతఆచారి.రామమోహనరెడ్డి,జిఏఎన్.చారి.యస్.టి.ఎం.భాష .యు.ఆర్.సి.రెడ్డి.గోపాల్ రెడ్డి.అన్ని అసోసియేసన్‌ల నేతలు ఉద్యోగులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేంపల్లె మేజర్ న్యూస్:** నేడు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. 33 కేవి వేంపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గాజులపేట ఫీడర్ మరియు యు.రాజుపాళెం, తంగేడుపల్లి వ్యవసాయ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా ఆయా ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వినియోగదారులతో పాటు రైతులు గమనించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## తెలంగాణ మలక్ పేట ఎన్నికల ఇన్చార్జిగా పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల జరుగుతున్న విషయం తెలిసింది భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి ఆయన పోతు గుంట రమేష్ నాయుడు ని బిజెపి కేంద్ర పార్టీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీలో తనకున్న అనుభవాన్ని అంతా రంగరించి ఆ ప్రాంతంలో గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని వారు తెలియజేశారు ఈ సందర్భంగా ఈ గురుతురమైన బాధ్యతను అప్పగించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ తరంచుక్కకి అలాగే బిజెపి జాతీయ సంఘటన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలని వారు తెలిపారు

## చెకుముకి సైన్సు సంబరాలు జయప్రదం చేయండి



**కలసపాడు మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి, పోరుమామిళ్ల మండల కార్య దర్శి గురయ్య పిలుపు నిచ్చారు. శనివారం కలసపాడు మండలం నందలి ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాల లోని హైస్కూల్ లను సందర్శించి ప్రధానోపాధ్యాయులకు హెచ్.ఎం నోట్ లను అందజేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ జె.వీ.వీ ఆధ్వర్యంలో నవం బర్ 10న పాఠశాల స్థాయిలో, నవంబర్ 30న మండల స్థాయిలో, డిసెంబర్ 17న జిల్లా స్థాయిలో పరీక్షలు ఉంటాయన్నారు.8,9,10 తరగతుల విద్యార్థు లందరూఈ పరీక్షల్లోపాల్గొనివిజయవంతం చేయాలన్నారు. కలసపాడు మండలం లోనివిద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని వారు అన్నారు

# మిట్స్ కళాశాలలో ఆకట్టుకున్న పూర్వవిద్యార్థుల సమావేశం

– పాత జ్ఞాపకాలు నెమరువేసుకొన్న విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు శనివారం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి మిట్స్ పూర్వ విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పూర్వ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయన మాట్లా డుతూకళాశాలలో చదివిన మా కళాశాల విద్యా ర్థులు అనేక మంది కేంద్ర,రాష్ట్ర మరియు ఐటీ సంస్థలలో వివిధ ఉన్నత స్థానాల్లో ఉండి ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలుస్తు న్నారని ఆయన అన్నారు. 1998లో స్థాపించిన మా సంస్థ నుంచి ఎంతో మంది విద్యార్థులు తమ విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయిలో నిలవడం,కళాశాలను గుర్తుపెట్టుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.కళాశాల స్థాపించినేటికీ25 సంవత్సరాలలో అడు గుపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి బ్యాచ్ విద్యార్థిని సుష్మ,డీఆర్డిఓ (భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ) మాట్లాడుతూ 1998లో గల టెక్నాలజీకి 2023లో గల టెక్నాలజీ ఎంతో ఆధునికతో కూడి ఉన్నదని,ప్రతిదీ ఇప్పుడు మనకు ఇంటర్నెట్ లో దొరుకుతున్నది,సకాలంలో ఇంటర్నెట్ వాడకం మన కెరీర్ ను తీర్మానిస్తుందన్నారు.విద్యార్థులు టెక్నాలజీకి తగ్గట్టుగా వారి కెరీర్ ను మార్చు కోవాలని ఆమె అన్నారు.ఈ సందర్బంగా పూర్వ విద్యార్థులు ఆనాటి తమ జ్ఞాపకాలను నెమరవేసు కున్నారు.ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించు కొని సందడిగా గడిపారు.తమతమ విభాగాలలో గల అధ్యాపకులను కలిసి వారి తీపిగుర్తులను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్,డాక్టర్ కమల్ బాషా,అలుమ్ని రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించుకోవాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 లో భాగంగా శనివారం జమ్మలమడుగు పట్టణం ఏడవవార్డుపరిధిలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల యందు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల శిబిరాన్ని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుకు కల్పించాలని బి.ఎల్.ఓ లను కోరారు. ఓట్లను తొలగించడం గాని ట్రాన్స్ఫర్ చేయడం గాని ఓటరు అనుమతి లేనిదే మార్పులు చేర్పులు చేయవద్దని కోరారు. తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఎ శంకర్ బి. ఎల్.వో లు లక్ష్మీదేవి, అఖిల్ రెడ్డి, ఓటర్లు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో మంగంపేట అగ్రహారం వద్ద గల ఎస్టీ బాలికల పాఠశాలలో శనివారం సివిల్ జడ్జి అంజన ప్రియదర్శిని ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , లాయర్లు సురేష్, అంబికా తది తరులు పాల్గొన్నారు.

# ఏ ఇంటి నెంబర్‌లో ఉన్న ఓట్లు ఆ ఇంటిలోనే ఉండేలా చర్యలు తీసుకోండి

వినతిపత్రాన్ని ఇచ్చిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** రామనపల్లి గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్ లో ఉన్న ఓట్లు ఒకే ఇంటి నంబర్ నందు వివిధ కుటుంబ సభ్యులు ఉన్నారని అట్టి డోర్ నంబర్లును క్రమబద్దీకరించాలని కార్యదర్శి ద్వారా తహసీల్దార్‌వినతిపత్రం ఇచ్చామనిటీడీపీజిల్లాఅధికారప్రతినిధిమన్సూర్‌అక్బర్ తెలిపారు.ఈ సందర్భంగా మన్సూర్ ఆయన మాట్లాడుతూ ఒక బూత్ లో ఎన్ని ఇంటి సంఖ్యలు కేటాయించారో ఆ ఇంటి సంఖ్యలో కుటుంబ సభ్యులను అదే బూత్ లో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి ఇంటి సంఖ్యలు వేరే ఇంటి సంఖ్యలో ఉండడం మూలంగా వేరే బూత్ లో ఓట్లు పడుతున్నాయని వాటికి కూడా సరిచేసి ఫస్ట్ డోర్ నంబర్ నుండి లాస్ట్ డోర్ నంబర్ వరకు సీరియల్ గా క్రొత్త ఓటర్ లిస్ట్ ఇవ్వాలని కోరారు. అలాగే మరణించిన,డబల్ ఎంట్రీలు తీసేయాలని ఆయా బిఎల్ ఓ లకు కంప్లైంట్ చేశారన్నారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ యూనిట్ ఇంచార్జి లు బుజ్జన్న,కృష్ణా రెడ్డి,బిసి సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం,టీడీపీ నాయకులు ముండ్ల నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

– లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ హైస్కూల్ నందు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలపారు. శనివారం స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు సుమారు 555 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు.ఇందులో సుమారు 60 మంది విద్యార్థులకు దృష్టిలోపాలను గుర్తించి వారికి దృష్టి సామర్ధ్య పరీక్షలు నిర్వహించటం కోసం లయన్స్ కంటి ఆసుపత్రికి సిఫారసు చేశామన్నారు.విద్యార్థి దశలో దృష్టిలోపాలతో వున్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వాటిని సరిదిద్ది వారికి మంచి భవిష్యత్తును అందించాలన్న లక్ష్యం తో లయన్స్ క్లబ్ విస్తృతంగా కంటి పరీక్షలు నిర్వ హించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద న్నారు. త్వరలోనే లయన్స్ కంటి ఆసుపత్రిలో ఎంపిక చేసిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారికి అవ సరమైన మేరకు కంటి అద్దాలు ఇవ్వడం లేదా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,లయన్స్ ఆసుపత్రి సిబ్బంది పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో లోటుపాట్లను సరిచూసుకోండి

– టిడీపి కార్యకర్తలకు బొమ్మిశెట్టి పురుషోత్తం సూచన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 4,5 తేదీల్లో ఓటర్లను కొత్తగా చేర్చు కోవడం,మార్పులు చేర్పులు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతోందని కావున టిడిపి నాయకులు,కార్యకర్తలు ఓటరు జాబితాలను సరిచూసుకోవాలని మాజీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెంబర్,టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి దొమ్మల పాటి రమేష్ ఆదేశాల మేరకు శనివారం నీరుగట్టువారిపల్లె,గౌతమ్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఓటర్ వెరిఫికే షను లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ కొన్ని పోలింగ్ స్టేషన్స్ కొత్తగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, గౌతమ్ హైస్కూల్ నందు కొత్తగా 3 బూత్ లు,కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు ఏవైనా వుంటే నాయకులు, కార్యకర్తలకు ఓటర్ జాబితాను పరిశీలించుకోవాలన్నారు.ఈ రెండు రోజులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి తమ ఓటును కాపాడుకోవాల న్నారు.నూతన పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌ఓలతో కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అదే విధంగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని టిడిపి కార్యకర్తలు సంబంధిత ధ్రువపత్రాలతో వారి పరిధిలోని బిఎల్‌ఓలను సంప్రదించారన్నారు.ఈ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, సురేంద్ర, సురేష్, ఆదినారాయణ,మనోజ్,భాగ్యలక్ష్మి,రెడ్డయ్య ఇతర బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# 120వ రోజు దిగ్విజయంగా కొనసాగుతున్న పవనన్న ప్రజా బాటకార్యక్రమం

రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలోని ఈడికి పాలెం, మార్కెట్,లలో 120 వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించి జనసేన పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను జనసేనపార్టీ గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే మన రాష్ట్రం బాగుపడుతుందని మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ప్రజలకు వివరిం చారు. జనసేన పార్టీ రాష్ట్రచేనేతకార్యదర్శిరాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు ,లీగల్‌సేల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, ఆచారి, గోపి, గోవర్ధన్, కిషోర్, జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదిరులు పాల్గొన్నారు.



# రాజంపేట నియోజకవర్గంలలో 6 మండలాల్లో అన్న క్యాంటీన్ త్వరలో ప్రారంభిస్తాం

అన్నమయ్య ప్రాజెక్టు బాధితుల సమస్యలను పరిష్కరిస్తాం – రాజపేట టిడిపి నేత గంట నరహరి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి పలు గ్రామాలు ముంపుకు గురై సర్వం కోల్పోయి నిర్వాసితులుగా ఎంతో మంది ఇబ్బందులకు గురయ్యారని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని టిడిపి నేత గంటి నరహరి తెలిపారు. శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముంపు ప్రాంతాలను పరిశీలించి అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. అని రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్రభుత్వం బాధితులకు పక్క గృహాలు నిర్మించలేదన్నారు. అంతను ఆ ప్రాంతాలను తిరిగి పరిశీలించి, సమస్యలు తెలుసు కొని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అలాగే టిడిపి ప్రభుత్వంలో పేదలకు ఆకలి తీర్చే అన్నక్యాంటీన్ గొప్ప కార్యక్రమాన్ని తిరిగి 6 మండలాల్లో నిర్వహిస్తామని, మొదటగా రాజంపేట పట్టణంలో త్వరలోనే ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట రూరల్ అధ్యక్షుడు సుబ్బ నరసయ్య,



సుండుపల్లె మండల అధ్యక్షుడు రెడ్డప్ప, పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి,ఒంటిమిట్ట మండలం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బి.కొత్తకోట మండలంలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం బి. కొత్తకోట నగర పంచాయతీ ఆవరణంలో జర్నలిస్టులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి,ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను బయటకు తీసుకువచ్చే జర్నలిస్టుల భద్రత కోసం వారికి నీడనిచ్చేలా ఏపీ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.సుదీర్ఘకాలంపాటు ఎదురు చూస్తున్న జర్నలిస్టులకుఇంటిస్థలాలు మంజూరు చేయడం పై రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌జర్నలిస్టు శామీర్ భాష, జర్నలిస్టులు శంకర్,శివరామిరెడ్డి,మోహన్ రెడ్డి, హరికృష్ణ, ఎస్ఎం రఫీ, మనోహర్, వెంకటరమణారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అమర్నాథ్ రెడ్డి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా అమర్నాథ్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు ఈయన గతంలో పొద్దుటూరు వన్ టౌన్ ఎస్సై గా పనిచేసి బదిలీ నిమిత్తమై కాశి నాయన పోలీస్ స్టేషన్కు వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న హరి ప్రసాద్ లూప్ లైన్ ఎస్ఐగా హైదరాబాదుకు బదిలీపై వెళ్లారు

## మీకోసం సేవా సంస్థ కు బెస్ట్ ఎన్జీఓ అవార్డ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** గ్రామ జ్యోతి సొసైటీ ,మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో మూవ్ మెంట్ ఇండియా వారి ఆదేశాల మేరకు కడపజిల్లా లో జూలై నుండి అక్టోబర్ వరకు మానవ అక్రమ రవాణా మీద అవగాహన సదస్సులు కడప జిల్లాలో మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినందుకుగాను మీకోసం సేవా సంస్థ కు " బెస్ట్ ఎన్జీఓ అవార్డ్" అన్నమయ్య జిల్లా అడిషనల్ జడ్జి బండెల అబ్రహం చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి అబ్రహంమాట్లాడుతూ జూలై నుండి అక్టోబర్ వరకు మానవ అక్రమ రవాణా అరికట్టాలని దేశ వ్యాప్తంగా 500 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహిం చారని, మూడు లక్షలు మంది పాల్గొన్నారని, మానవ అక్రమ రవాణాకు ప్రతి ఒక్కరూ వ్యతిరేకంగా పోరాడాలని ఆయన తెలిపారు. దక్షిణ భారత దేశం కు సంబంధించి వాక్ ఫర్ ఫ్రీడమ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం మీటింగ్ ఈరోజు మదనపల్లిలో జరిగిందని, 30 మంది ఎన్నిక చేసిన ఎన్జీఓ లు పాల్గొన్నాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మూవ్ మెంట్ ఇండియా ప్రతినిధులు నిస్సీ, ఫెలిసియ, గ్రామ జ్యోతి సొసైటీ సుభద్ర, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## పాత్రికేయుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు

### పాలాభిషేకం నిర్వహించిన ప్రింట్ మీడియా మిత్రులు

**పులివెందుల మేజర్ న్యూస్ :** 2019 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా పాత్రికేయులకు అందించే ప్రోత్సాహాల్లో భాగంగా ఇళ్ల స్థలాల మంజూరు గురించి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతగా పులివెందుల ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల ప్రెస్ క్లబ్ దగ్గర ప్రింట్ మీడియా అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించినటువంటి ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్లో అక్రిడేషన్ కలిగే ఐదు సంవత్సరాల అనుభవం కలిగినటువంటి జర్నలిస్ట్ సోదరులకు సంక్రాంతి నాటికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా నిర్ణయించడం పట్ల పులివెందుల ప్రింట్ మీడియా మిత్రులు మిక్కిలి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, పాలాభిషేకం కేక్ కట్ చేసే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, గౌరవాధ్యక్షులు మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణారెడ్డి, వివేక్ యాదవ్, కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి ఓం ప్రకాష్, ఉపకోశాధికారి మురళి, సభ్యులు గంగరాజు, అమర్, సురేంద్ర, చిక్కని హరికుమార్, రమణ, పుల్లయ్య, చిన్న నరసింహులు ,విశ్వనాథ్, రామ్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.



పాలాభిషేకం నిర్వహిస్తున్న ప్రింట్ మీడియా సోదరులు


సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

**సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.**

**9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.**

**అభిప్రాయాలు పంపదలిస్తే...**

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## రేషన్ బియ్యం పట్టివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద 18 బస్తాలు రేషన్ బియ్యం పట్టుబడినట్లు విజిలెన్స్ సిఐ రెడ్డప్ప తెలిపారు. శనివారం అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అక్రమ రేషన్ బియ్యం సరఫరాపై తనిఖీ చేశారు. పెండ్లిమర్రి మండల పరిధిలోని నందిమండలం గ్రామానికి చెందిన ఖదీర్ అనే వ్యక్తి ఆటో ద్వారా కదిరి ప్రాంతానికి రేషన్ బియ్యం తరలిస్తుండగా.. పట్టుబడినట్లు విజిలెన్స్ అధికారి వెల్లడించారు. రేషన్ బియ్యం, ఆటోను వేంపల్లె పోలీసు స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజలు జింకా వైరస్ పై అప్రమత్తంగా ఉండాలి



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు జింకా వైరస్ పై ముందస్తు అప్రమత్తంగా ఉండాలని కోసువారిపల్లి డాక్టర్ ముని కుమార్ సూచించారు. మెడికల్ ఆఫీసర్ అనుపమ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కోటకొండ ప్రాథమిక పాఠశాలలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జింకా వైరస్ కర్ణాటక సరిహద్దు నుండి ప్రభలే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్ర జ్వరం, కీళ్లు, ఒంటి నొప్పులు అధికంగా ఉంటాయన్నారు. ఈ లక్షణాలు ఎక్కువగా చిన్న పిల్లల్లో అధికంగా ఉంటుందని ఈ దోమ కాటుకు గురి కాకుండా కాళ్లకు సాక్స్ లు, ఒంటినిండా బట్టలు ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యాధి నివారణకు ప్యారా సెటి మాల్ మాత్రలతో పాటు బీ కాంప్లెక్స్ మాత్రలు మూడు నుంచి ఐదు రోజుల వరకు వాడాలన్నారు. నరాల బలహీనత ఉన్న రోజులు ముందస్తుగా వైద్యశాలల్లో చికిత్సలు పొందాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, కాచి వడబోసిన నీరు తాగాలని, దోమల నివారణకు దోమతెరలు, వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేల్ అసిస్టెంట్ కృష్ణ నాయక్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోండి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చీఫ్ ఎలెక్టోరల్ అధికారి మల్లి కార్జు రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 4, 5 , డిసెంబర్ 2,3 తేదిలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 లో భాగముగా స్పెషల్ కాంపెయిన్ నిర్వహించవలసినదిగా ఆదేశాల జారీచేసి ఉన్నందున, నవంబరు, 04,2023 తేదిన 127 కోడూరు ఎస్.సి అసెంబ్లీ నియోజకవర్గము లో ఉన్నట్టు వంటి 252 పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు స్పెషల్ కాంపెయిన్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమము లో జనవరి 01,2024 నాటికీ 18 సం. పూర్తి చేసుకున్న యువతీ, యువకులు కొత్తగా ఓటు హక్కు పొందుటకు , నమోదు కాబడిన ఓటర్లు లో ఏదేని మార్పులు, చేర్పులు వంటి వాటికీ దరఖాస్తులను స్వీకరిస్తారు .ఈ స్పెషల్ కాంపెయిన్ ను శ్రీ వి మల్లికార్జున్ రెడ్డి, ఎలోక్టరల్ రిజిస్ట్రేషన్ అధికారి, 127 కోడూరు ఎస్.సి అసెంబ్లీ నియోజకవర్గము వారు పరిశీలించారు.

## బాడీ బిల్డర్స్‌ని అభినందించిన డీయస్ పి చైతన్య

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** 29న తేదిన ఇండియన్ బాడి బిల్డింగ్ ఫెడరేషన్ వారు భీమవరం పట్నంలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలు నిర్వహించారు. అందులో 100 మంది కి పైగా పోటీపడ్డారు, 70 కె జి యస్ ల విభాగములో రాజంపేట కు చెందిన ఆర్ బి బంగ్లా ఎదురుగా లియో ఫిట్నెస్ జిమ్ నిర్వాహకులు షేక్ గౌస్ బాష పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారు. అందుకు గాను శనివారం రాజంపేట డీయస్‌పివియన్‌కే చైతన్య , షేక్ గౌస్ బాష ని అభినందించి రాజంపేట ఏరియా నుండి మరికొంతమంది యువతకు ఆదర్శముగా నిలిచి వారిని కూడా మంచి బాడీ బిల్డర్స్ గా తీర్చిదిద్దాలి. అ . ఇతను గతములో కూడా 2021 వ సంవత్సరములో రాష్ట్రస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించినారని కొనియా డినారు. కావున రాజంపేట యువత చెడు వ్యసనాలకు లోనుకాకుడా షేక్ గౌస్ బాష సేవలు వినియోగించుకొని ఆరోగ్యముతో పాటు మంచి శరీర సౌష్టవము పొందాలని సూచించారు. షేక్ గౌస్ బాష మరిన్ని పోటీలలో పాల్గొని విజయము సాదించాలని, రాజంపేట కు మంచి పేరు తీసుకొనిరావాలి అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ సి ఐ నరసింహా రెడ్డీ, రూరల్ సి ఐ మంజునాథ రెడ్డీ మన్నూరు ఎస్ ఐ భక్త వత్స లం పాల్గొన్నారు.



## ఏపీవీవిపీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

– ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.గిరిబాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీవీవిపీ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.గిరిబాబు డిమాండ్ చేశారు.శనివారం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్ట్ అవుట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన మేరకు నేడు కేవలం 10 వేల మందినే రెగ్యులర్ చేస్తామనడం సరికాదన్నారు.ముఖ్యమంత్రి హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి 4 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు రద్దు చేయలేదన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం జీతం (బేసిక్ పే,డి.ఏ,హెచ్ ఆర్ఏ) చెల్లించాలని, వైద్యవిధాన పరిషత్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని,డైటిసియన్ పదోన్నతులు కల్పించాలని,ఎంఎన్ఓ /ఎఫ్ఎన్ఓలకు అడిషనల్ హెచ్ఆర్ఏ చెల్లించాలని,థియేటర్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని,ఏపీవీవీపి ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలన్నారు. వైద్య విద్యా విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగులో ఉన్న జీతాలు చెల్లించాలని,అప్కాస్ లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని లైబ్రేరియన్,నాన్ మెడికల్ అసిస్టెంట్ గెజిటెడ్,పదోన్నతులు కల్పించాలని,అర్హులైన నాలుగో తరగతి ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ పదో న్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పారామెడికల్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ మంజూరు చేయాలని, పెం డింగులో ఉన్న సరెండర్ లీవ్ జీతం,జిపిఎఫ్, ఏపి.జి.ఎల్ఐ,151 జిఓ ప్రకారం అల్లోవాన్స్ చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులకు,సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు సరోజ,ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి వెంకటేష్ ,శ్రీనివాసులు, రమణమ్మ, విజయలక్ష్మి, ఉమాపతి,జా నకి రాం,జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు జన్మదిన వేడుకలు

– రైతులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గంలో స్థానిక టమాటా మార్కెట్ యార్డు వద్ద కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు జన్మదిన వేడుకలు అభిమానులు,రైతుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగాయి.అభిమానులు,బలిజ కులస్తులు మేళతాళాలతో టపాకాయలు పేల్చి మధు బాబుకి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మరియు చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు కాపు సంక్షేమ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్,అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి రాణి,ములకలచెరువు జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోతులసాయినాథ్,తంబళ్లపల్లికాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు అధికారి దేవేంద్ర అర్జున్,తిరుపతి జిల్లా కాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు హిమవంత్ రాయల్, మల్లికా, రూప,తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షులు వెంకట్,రైతు విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షులు రమేష్ రాయల్, తంబళ్లపల్లి జనసేన నాయకులు రాజన్న,పవర్ ఆఫ్ ద టీం అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ ముఖ్యఅతిథిలుగా హాజరై జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో దుబాయ్ శీను,రెడ్డి సురేష్,అశ్వత్ రాయులు సుప్రీమ్ హర్ష తుపాకుల ధరణి రాయల్,శోభ లక్ష్మీదేవి,తక్కోళ్ల శివ,చంద్రశేఖర్, శ్రీనివాసులు, రమేష్, సిద్దు, స్టీఫెన్,సోను,యూనస్ బొమ్మిశెట్టి రాజా,పసుపులేటి మూర్తి,శివ స్వామి వెంకటేష్,ఫల్గుణ,గంగాధర చిన్న రెడ్డి,రాయదుర్గం జనార్ధన మరియు వందలాది మంది కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.సభికుల ప్రసంగం అనంతరం కేక్ కటింగ్ మరియు రైతులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జడ్పిటిసి...

**కాశి నాయన మేజర్ న్యూస్ :** ప్రకాశం జిల్లా ఖమ్మం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాశి నాయన మండల జడ్పిటిసి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలింపు . కాశి నాయన మండలం జెడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఒంగోలులో చికిత్స పొందుతూ మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లారని వాళ్ల కుటుంబ సభ్యులు తెలిపారు వీరి వెంట బద్వేల్ ఎమ్మెల్సీ దేవసాని గోవిందరెడ్డి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి కలసపాడు జడ్పిటిసి అంకన్న గురువు రెడ్డి వైఎస్ఆర్సిపి బద్వేల్ నాయకులు నల్లేరు విశ్వనాథరెడ్డి తదితరులు హైదరాబాదుకు తరలి వెళ్లారు

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం...

– జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పై హర్షం...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బి. కొత్తకోట మండలంలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం బి. కొత్తకోట నగర పంచాయతీ ఆవరణంలో జర్నలిస్టులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను బయటకు తీసుకువచ్చే జర్నలిస్టుల భద్రత కోసం వారికి నీడనిచ్చేలా ఏపీ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం పై రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శామీర్ భాష, జర్నలిస్టులు శంకర్, శివరామిరెడ్డి, మోహన్ రెడ్డి, హరికృష్ణ, ఎస్ఎం రఫీ, మనోహర్, వెంకటరమణారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

– ఎంఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 11న హైదరాబాదు నగరంలో నిర్వహించే మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర పిలుపునిచ్చారు.శనివారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వై.రవీంద్ర మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాదులో పెరేడ్స్ గ్రౌండ్ నందు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆద్వర్యంలో జరుగుతుందని తెలిపారు.ఈ సభకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని వెల్లడించారు.కావున అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి మాదిగ బిడ్డలు అధికారులు సంఖ్యలో ఈ విశ్వరూప మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గం నాయకులు ఆరేటి వాసు,మనోహర్,రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడం హర్షణీయం

అక్రిడిటేడ్ అన్న మాట తొలగించండి - ఏపియుడబ్ల్యుజే రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండపల్లె అక్కులప్ప



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం గొప్ప పరిణామమని ఏపియుడబ్ల్యుజే రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండపల్లి అక్కులప్ప శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నవరత్నాల పేరుతో ప్రకటించిన పార్టీ ఎన్నికల ప్రణాళికలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అనే అంశాన్ని చేర్చారని,గుర్తుచేస్తూ ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని అభినందించారు.క్యాబినెట్ నిర్ణయం వల్ల అరకొర ఆదాయాలతో బతుకుతున్న చిన్న,మధ్యతరహా పత్రికల జర్నలిస్టులకు ఎంతో మేలు జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.డాక్టర్ వై.ఎస్ తొలి విడత సీఎంగా ఉన్నప్పుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని జర్నలిస్టుల హౌస్ బిల్డింగ్ సొసైటీలకు పెద్ద ఎత్తున భూములు కేటాయించారని ఆయన గుర్తు చేశారు.తండ్రి బాటలోనే నడిచి జర్నలిస్టుల పట్ల తనకు గల గౌరవాన్ని జగన్మోహన్ రెడ్డి ఈ విధంగా ప్రకటించడం వల్ల,ముఖ్య మంత్రి పట్ల జర్నలిస్టులకు కూడా గౌరవం పెరిగిందన్నారు.ప్రభుత్వం,జర్నలిస్టు సమాజం మధ్య ఉన్న దూరం ఇప్పుడు ఈ నిర్ణయంతో,దాదాపు తగ్గిపోయిందన్నారు. ఎక్కువమంది జర్నలిస్టులులబ్ధిపొందేవిధంగాఅక్రిడేటెడ్ అనే పదాన్ని ఉత్తర్వుల్లో, పెద్దమనసుతోతొలగించాలనిబండపల్లిఅక్కులప్పకోరారు. సమగ్రమైన, సమర్థవం తమైన అక్రిడిటేషన్ పాలసీని రూపొందిం చడంలో ఉన్నతఅధికారయంత్రాంగంవిఫలమైందనిఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది జర్నలిస్టులకు ఈ పాలసీ వల్ల కార్డు లురాలేదన్నారు. ప్రధానంగా చిన్న,మధ్యతరహా పత్రికల వారికి అన్యాయం జరిగిందన్నారు.ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అయితే ఆక్రిడిటేషన్లతోసంబంధంలేకుండాస్థానికంగాపనిచేస్తున్న వారందరికీ లబ్ది పొందేందుకు వీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## బద్వేల్ నియోజకవర్గాన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించాలి : సిపిఐ డిమాండ్

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం - కాశీనాయన మండలంలో సిపిఐ కరువు పర్యటన



**కాశినాయన మేజర్ న్యూస్ :** తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు కోరల్లో చిక్కుకున్న రైతన్న ఆదుకోవాలని నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ కాశి నాయన మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని ఆనం వారి పల్లి ,బసనపల్లి, కోడిగుడ్లపాడు గ్రామాలలో సిపిఐ బృందం పర్యటించింది ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... జిల్లాలో తీవ్ర కరువు ఛాయలు అలుముకుని రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం సూచినియమని బద్వేల్ నియోజకవర్గం లోని కాశీనాయన మండలంలో ప్రధానంగా పత్తి మిరప మినుము లాంటి పంటలు నీటి ఎద్దడి కారణంగా నిటారుగా పంట పొలాలు ఎండిపోయాయని రైతు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో గోడు గోడున ఏడుస్తున్నారని ఈ ప్రాంత రైతాంగానికి వరప్రసాద్వితమైన బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ ఉన్నప్పటికీ ఆ నీరు కేవలం చెరువులకే చేరుతున్న తరుణంలో పంట పొలాలకు నీళ్లు రాక బోర్లు ఎండిపోవడం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పంట కాలువల కోసం 150 నుంచి 200 కోట్లు ఖర్చు చేస్తే ప్రతి ఎకరానికి నీరు అందుతుందని పాలక ప్రభుత్వాలు అటువైపు ఆలోచించడం లేదని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఈ మండలంలో ఉన్నప్పటికీ రైతులకు చేసింది శూన్యమని రైతులు వేసిన ప్రతి పంటకు నష్టపరిహారం కింద ప్రతి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వం అని చెబుతున్న మన జిల్లా ముఖ్యమంత్రి చేసింది శూన్యమని అందుకే సిపిఐ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కరువు స్థానిక సమస్యలపై ప్రజల నుండి సమాచారం తీసుకుని ఈనెల 15న అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు సిపిఐ బృందంలో ఏరియా సహాయ కార్యదర్శులు పిడుగు మస్తాన్, చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి ఎదురు సుబ్బారెడ్డి మండల రైతు సంఘం నాయకులు పుల్లారెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి జీవన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సిటీల ఉద్యోగాల భర్తీ లో పారదర్శకత పాటించాలి

ఏపిపిఎస్సీ ద్వారా యూనివర్సిటీ అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియ జరపాలి - డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియంచిన్ని...




**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ల అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది అని ఈ ప్రక్రియ పారదర్శకంగా జరపాలని, ఏపిపిఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు శనివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 3220 పోస్టులకు యూనివర్సిటీ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చి యూనివర్సిటీలకే ఆ భర్తీ ప్రక్రియను అప్పగించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఏపీపీఎస్సీ ద్వారా గత ప్రభుత్వం భర్తీ ప్రక్రియను అప్పజెప్పితే ఈ ప్రభుత్వం ఆయా యూనివర్సిటీల కే భర్తీ బాధ్యతలు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు దారితీస్తుంది. కేవలం అర్హత కోసం మాత్రమే పరీక్షలు నిర్వహిస్తాము ఇంటర్వ్యూల ద్వారా 1:4 పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ చేపడతామని అందులో ఇప్పటికే కాంట్రాక్ట్ బేస్ కింద పని చేస్తున్న టీచింగ్ అసిస్టెంట్లకు 10 మార్కులు కలిపి వారికి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం వేలాదిమంది నిరుద్యోగులకు నష్టం చేకూర్చే విధంగా ఉందని అన్నారు.దీని ద్వారా ఏక పక్షంగా అక్ర మ మార్గాలలో కొంత మం దికి న్యాయం చేసేటట్లు భర్తీ ప్రక్రి య ఉందని అన్నారు.గతంలో రాష్ట్రము లో కొన్ని యూనివర్సిటీలలో అక్రమ నియామ కాల్లో పోస్టులు భర్తీ జరిగిన సంఘట నలు వున్నాయని అన్నారు.దీని ద్వారా రాజకీయ అండదండలు వున్న వారికే పోస్టులు దక్కుతాయని నిరుద్యోగుల్లో అనుమానాలు ఉన్నాయని అన్నారు. వెంటనే బీహార్ తరహా ఒక ప్రత్యేకమైనటువంటి బోర్డు ద్వారా లేక ఏపిపిఎస్సీ ద్వారాఅసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్‌షరీఫ్ ,గంగనపల్లి నాగార్జున ,ఉపాధ్యక్షులు ఆంజ నేయులు ,ట్రెజరర్ సురేంద్ర పాల్గొన్నారు.

## అక్కడక్కడ సిసి రోడ్లు వేశారు డ్రైనేజీ మరిచారు

- సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు విమర్శ...



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** 130 కోట్ల ప్రభుత్వ నిధులతో బద్వేలు పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు వేయకుండా, వైసిపి నాయకుల వెంచర్లకు పోయే దారిలో మాత్రమే వేసి అక్కడక్కడ అధికార పార్టీ కనుసన్నలలో వార్డులలో మాత్రమే సిసి రోడ్లు వేసి డ్రైనేజీ కాలవలను మరిచారని భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ పట్టణ సమితి కార్యదర్శి పెద్దలపల్లె బాలు విమర్శించాడు. శనివారం నాడు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుండి 13వ తేదీ వరకు పట్టణంలో అన్ని ప్రాంతాలలో పర్యటనలు ఉంటాయని ఈ పర్యటనల్లో ప్రజలందరూ పాల్గొని సమస్యలను సిపిఐదృష్టికితేవాలని ఆయన కోరాడు. పూసలవాడసుందరయ్యనగర్ త్యాగ రాజు కాలనీ కాలనీలో సిపిఐ బృందం పర్యటించడం జరిగింది. 1400 కుటుంబాలు ఉన్న సుందరయ్య కాలనీకి స్మశానం స్థలము లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచాడు. ఇప్పటికైనా పాలకపక్షం అధికారులు సుందరయ్య కాలనీకి దృష్టి పెట్టి కాలనీ లోని సమస్యలను పరిష్కరించాలని,వెంటనే కాలనీకి స్మశానం ఏర్పాటు చేయాలని, ఆయన కోరారు 130 కోట్ల నిధులు ఏమి అయ్యాయని ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు వివక్షకు గురవుతున్న దళితవాడలు పేదల నివసించే కాలనీలలో డ్రైనేజీ సిసి రోడ్ల పనులు ప్రారంభించాలని. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని ఆయన హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకట రమణ,పట్టణ సమితి సభ్యులు నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలపాటి షలోమి, ఏసన్న, మహిళా నాయకురాలు హాజీరా, చిన్నయ్య, ఖాజాబీ, మున్ని, బీబీ, షేక్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు

## యర్రగుంట్లలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నగరంలోని కడప రోడ్ నందు పాత జిమ్ నందు జనసేన పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర జనసేన కార్యదర్శిలు కాటంశెట్టి నాగేంద్ర, మకరం చాంద్, కడప జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర మాట్లాడుతూ తండ్రి ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక శిల్పాన్ని తనయుడు అధికారంలోకి రాగానే ఒక శిల్పాన్ని నాటడానికి, చుట్టూ మొలిచిన కంపచెట్లను సీఎం చుట్టుపక్కల కార్యక్రమాలు జరిగితే దిగడానికి హెలిపాడ్ దిగటానికి మాత్రమే విధులు కేటాయిస్తున్నారే తప్ప, స్టీల్ ప్లాంట్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించలేదని ఎదవ చేశారు. కనీసం చెట్లు నాటిన ఈపాటికి వాటి నుంచి ఫలాలు వచ్చేవని ఇకనైనా ప్రజలు మేలుకోవాలని ఆయన అన్నారు. మకరం చాంద్ మాట్లాడుతూ ఇప్పటినుండి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నాదెళ్ల మనోహర్ నాగేంద్ర బాబుల సహకారంతో టిడిపి సమన్వయంగా సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి కలుపుకొని గెలుపుకు దశ దిశ నిర్దేశిస్తారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తో మాట్లాడి తెలుగు గంగా, హంద్రి మిగులు జలాలను ముఖ్యమంత్రి ఈ చేతగాని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా ముఖ్యమంత్రి అయిన కూడా రాయలసీమ ప్రాంతాలలో ప్రస్తుత కాలంలో కరువు జిల్లాగా ప్రకటించుకోలేని ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. మాట తప్పము మనము తిప్పము అన్న వైఎస్ఆర్ కుటుంబంలో నుంచి వచ్చిన జగనన్న బాణం చివరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పోటీచేయడం మాట తప్పడం కాదా? మడమ తిప్పడం కాదా? అంటూ దీపావళికి పిల్లలు కాల్చు రాకెట్ వలే జగనన్న వదిలిన బాణం తిరిగి కాంగ్రెస్ లోనే చేరిందన్నారు. యర్రగుంట్ల నాయకులు జగదీష్ మాట్లాడుతూ ఎర్రగుంట్ల లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర కార్యదర్శులకు మన జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ కార్యాలయం అనేది దేవాలయం లాంటిది ఇందులో కూర్చుని ప్రతి ఒక్కరు కార్యక్రమాలకు చర్చించుకోవచ్చు అన్నారు.




## 111వ రోజుకు చేరిన రామాయణ పఠనం

**లింగాల మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిగండ్ల పంచాయితీ పరిధిలోగల దేవరకోణలో చేపట్టిన రామాయణ పఠనం కార్యక్రమం శనివారం నాటికి111 వ చేరిందని నిర్వాహకుడు బాలకృష్ణారెడ్డి తెలిపారు. చాతుర్మాస దీక్ష కార్యక్రమంలో భాగంగా ఇక్కడ అనంతపురం దత్తరాజ మునీంద్ర స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా చాతుర్మాస దీక్షలు ముగుస్తాయని బాలకృష్ణారెడ్డి వెల్లడించారు.

